మధ్యాహ్నం రెండు కావస్తోంది. భర్త భోజనానికి వస్తాడని ఎదురుచూ స్తూ కూర్చుంది. అప్పటిదాకా. అప్పుడు ఫోనో చ్చింది- ఏదో అర్జంటు మీటింగువుం దనీ, లంచ్ కి ఇంటికిరావట్లేదని . పొద్దున్న ఇడ్లీ లు తిని వెళ్లాడు శ్రీ ధర్. అతనికిష్టం దా అని అవపెట్టిన కందకూర ములక్కా యలు వెసి పప్పు లుసూ చేసింది.

ఇదివరకు ఆఫీసుదూరంగా ఉన్నప్పుడు ఆఫీసుకేంటీను లోనే భోంచేసేవాడు. ఇంటి నుంచి కేరేజి పట్టుకెళ్లడం అతని కిష్టం ఉండె దికాదు. ఇప్పుడు ఆఫీసు దగ్గరే , గా కారుంది . అందుకని ఇంటికే వస్తున్నా డు. భోజనా నికి. అప్పుడప్పుడు ఏదైనా పనిప తే రాడు. అతను మధ్యాహ్నం ఇంటికి రావ డం మొదలు పెట్టినప్పటినుంచే అరుణకి వం ట చెయ్యాలంటే ఉత్సాహంపుడుతోంది.కూతు రు పెళ్లయి అత్తవారింటి కెళ్లిపోయింది.కొడు కు ఉద్యోగరీత్యా ఢిల్లీలో ఉంటున్నాడిప్పుడు రు వెళ్లనుంచీ ఇక ఇంట్లో ఉండేది తనొక ర్తే భర్తఆఫీసుకి వెళ్లిపోతే .

ఒక్కర్తే టేబుల్ దగ్గర కూర్చుని యధావిధిగా అన్నీ అమర్చుకుని భోంచే య్య బుద్ధిపుట్టలేదు. ఓ ప్లేటులో అన్నం పెర సు, కాస్త కూర వే సుకుని , ప్లేటు తెచ్చుకుని ముందు గదిలో కుర్చీలో కూర్చుని రెండు నిముషాల్లో తినేసిప్లేటు సింకులో పె సి. చెయ్యి కడిగేసుకుంది.

వచ్చి మళ్లీ కుర్చీలో కూర్చుంది. పేపరు చదవడంఅప్పటికేపూర్తయిపోయింది. లెండింగ్ లైబ్రరీ నుంచి తెచ్చుకున్న పుస్తక తీసింది చదువుదామని చటుక్కున గుర్తొ చ్చింది ఆ క్రితం సాయంత్రంకొన్న ఆల్బమ్ సంగతి ఇంట్లోఆల్బమ్ లేకకాదు కొం ది కొన్నది. అది పాతది. చిన్నది. తనపెళ్లి గో ..గో బహుకరించినది. అందులోనే పెడుతూ గా వచ్చింది ఫోటోలు పెళ్లయినప్పటినుంచీ

అరుణ పెళ్లయి పాతికేళ్లయింది. సరిగ్గా పాతికేళ్లు ఇంకో వారం రోజు లో పూర్తవుతాయి. సిల్వర్ జూబ్లీ గనంగా జర పు కోవాలని ఉరకలు వేస్తోంది అరుణ మనసు. పిల్లలిద్దరూ వస్తే బావుండునని ఎంతగా నో అనుకుంటి. కొడుకు ఉద్యోగంలో కొత్త గా చేరాడు. అదీ ఒక ప్రైవేటు కంపెనీ .



సెలవు తీసుకోవడం కుదరదనీ, సారీమమ్మీ అని రాశాడు.కూతురైనా వస్తుందని ఎంతో ఆశపడింది. కాని వాళ్ల ఆడబిడ్డకి పురిటిరో జులు రావడం కుదరదు,క్షమించమ్మా అని రాసింది.

1 చూ ముందు నిరాశ చెందినా క్రమంగా మనస్సు కుదుట పరుచుకుంది. క్లోజ్ ఫ్రెండ్స్ నందరినీ డిన్నర్కి పిలిచి, తను కొనుక్కున్న గద్వాల చీర కట్టుకుని, మాచింగ్ గా కొత్తగా, చేయించుకున్న పగడాల గొలుసువేసుకోవాలనుకున్నాక మళ్లీ ఉత్సాహం పుంజుకుంది.

భర్త అప్పుడప్పుడు తనకోసం ఏదైనా చీర, నగ కొని పట్టుకొచ్చి బహుకరించాలని ఉంటుంది. అరుణకి కానీ శ్రీధర్ ఎప్పుడూ ఆఫీసు గొడవల్లోనూ రిసెర్చిలోను మునిగి తేలుతూ ఉంటాడు. ఇంట్లో ఉన్నప్పుడు కూడా అర్ధరాత్రిదాకా పుస్తకాలు, ఫైల్సూ పుచ్చుకుని కూర్చుంటాడు. ఇల్లునడిపే బాధ్య త అంతా భార్యమీదే వదిలేవాడు. మధ్య మధ్యసలహాలూ విమర్శలూ తప్ప అతను చేసేదేమీ ఉండదు. అరుణకేం కావాలన్నా, పిల్లలకేం కావాలన్నా అన్నీ అరుణే కొనాలి. భర్త ముద్దుగా పట్టుకొచ్చి ఇస్తే తీసుకోవా లనే ముచ్చట ఇంతవరకు తీరలేదు. " నేను సంపాదించినదంతా నీకే ఇస్తున్నా కదా ఇంక వేరే ఇచ్చేందుకేముంటుంది? నీక్కావల్సింది నువ్వు కొనుక్కో నేను కాదంటానా!" అంటా డతను. అరుణ ఏదన్నా కొత్తగా కట్టుకున్నా, పెట్టుకున్నా గుర్తించను కూడా గుర్తించడు. నోరు తెరిచి "ఎలా ఉన్నాను ఇది కట్టుకుంటే" అనో, "ఎలాఉన్నాను ఇది పెట్టుకుంటే " అనో అడిగితే నువ్వెలాఉన్నా బావుంటావు". అని తేల్గ్గా కొట్టిపారేస్తాడు. "డాడీకి బొత్తిగా రొమాన్స్ తెలియదమ్మా!" అని నవ్వేది కూతురు మాధవి పైగా "ఉట్టిరో బోట్!" అనేది.

రొమాన్స్ సంగతి సరే, ఓ పూజాపు నస్కారాలు లేవు, ఓ పిక్నిక్కో లేవు. మళ్లీ మాట్లాడితే ఆదివారం పూటకూడా ఆఫీసుకి వెళ్లాలంటాడు. ఆ లేబరేటరీ అతని రెండో భార్య అన్నట్లుగా అదే ధ్యాసలో ఉంటాడు ఎప్పుడూ ఆ కొడుక్కి అన్ని తండ్రి బుద్ధులే వచ్చాయి. తండ్రీ కొడుకుల సబ్జక్ట్ ఒకటే అవడంవల్ల ఇద్దరూ అన్నదమ్ముల్లా స్నేహి తుల్లా కలిసి చర్చించుకుంటూ ఉంటారు గంటల తరబడి. తల్లీకూతుళ్ల "ఆడ కబుర్లు వాళ్లచెవికెక్కవు. వీళ్లని వాళ్లూ వాళ్లని వీళ్లూ "బోర్" అని వెక్కిరించుకుంటూ ఉంటారు!

అభిరుచులు కలవకపోయినా, అన్యోన్యం గానే సాగింది సంసారం. కొత్త ఆల్బంలో ఫోటోలు అతికిస్తూ గతస్మృతులలోపడి టైమెంతయిందోకూడా చూసుకోలేదు అరు ణపనిమనిషి బెల్ కొట్టే వరకూ సాయం కాలం అయిందన్న సంగతి గ్రహించలేదు. ఒకవైపు పనిమనిషి బాత్ రూములో పనిచే స్తుంటే మరోవైపు తను వంటింట్లో సాయం కాలానికి టిఫినూ. రాత్రికి భోజనం తయా రుచేసే సన్నాహాలుప్రారంభించింది.

ఇంతలో మళ్లీ బెల్ మ్రోగింది. "ఆయ నొచ్చేశారా !కారు చప్పుడు కాలేదే ...."అను కుంటూ వెళ్లి వీధి తలుపు తెరిచింది. ఎదు రుగా భర్తకాదు. భర్తదగ్గర రిసెర్చి చేస్తున్న కుసుమ అనే అమ్మాయి. కుసుమ అప్పు డప్పుడు తనగైడ్ తో చర్చించడానికే, ఆయన సలహాలు తీసుకోవడానికి ఇంటికి రావడం మామూలే. అయినా. ఆవేళప్పుడు రావడం అరుదు. అయినా సాయంకాలం 5 గంటలైనా కాకుండా ఆయన ఇంటికి వచ్చేస్తారని ఎలా అనుకొని ఉంటుంది! క్షణంసేపు ఆశ్చర్యపో యినా అరుణ చిరునవ్వుతో లోపలికి ఆహ్వా నించింది కుసుమను.

కుర్చీలో కూర్చున్నాక, "ఏమిటి విశేషం? ఇవ్వాళ పెందరాళే వచ్చావ్ ! డాక్ట రుగారు ఇంకారాలేదు కదా" అంది.

"అరె!" ఏదో అర్జంటు పర్సనల్ వర్క్ ఉంది. నేను మధ్యాహ్నం ఆఫీసుకి రావని చెప్పారుట పి.ఎ.తో. నేను ఆయన్నొక ముఖ్య విషయంలో సంప్రదించాలి. రెండురోజుల నుంచీ వీలు కుదరడంలేదు. పోనీ, ఇంట్లో దొరు కుతారేమోనని, ఈ దారిని వెడుతూ

# వెండి పండుగ

**- అబ్బూరి ఛాయాదేవి**



చూసిపోదామని వచ్చానండీ.

కుసుమ మాటలు వింటూంటే చక్కని సంగీతం మధ్యలో అపశ్రుతులు వినిపించినట్లు అరుణ కనుబొమ్మలు ముడుచుకున్నాయి. మధ్యాహ్నం భర్తఫోన్‌లో తనతో చెప్పిన మాటలకీ ఇప్పుడు కుసుమ చెబుతున్నదానికీ పొంతన కుదర లేదు. అయినా ఆ విషయమై అంతగా పట్టించుకోనట్లుగా ప్రసక్తి మార్చింది అరుణ.

కుసుమ కట్టుకున్న చీరమీదికి దృష్టి మళ్ళించింది. ఆ రకం చీరల గురించి మాట్లాడుతూంటే, కుసుమ మధ్యలో అందుకుని,

"అన్నట్లు ఆంటీ, డాక్టరు గారు కొన్న చీర మీకు నచ్చిందా?" అంది. "ఏం చీర?" అంది అరుణ తెల్లబోతూ.

"అదేనండీ, ఆ మైసూరు సిల్కుచీర! అది మీపుట్టినరోజుకని తీసుకొచ్చారు కదా?" అంది కుసుమ ఉత్సాహంగా.

అరుణకి షాకు తరవాత షాకు! తట్టుకోలేక పోతున్నా, ఎలాగో తమాయించుకుని, "ఓహో. ఆ చీరా!" అంది మనసులోని వెలవెలబోతున్న చిరు నవ్వు ప్రదర్శిస్తూ.

కుసుమ మరింత ఉత్సాహంగా చెబుతోంది "మొన్నామధ్య ఓ బ్లౌజ్ పీస్ కావలసి వచ్చి ఓ షాపు లోకి వెళ్ళాను అనుకోకుండా అక్కడ డాక్టరు గారు కనిపించారు. ఆయనతో మంగళ గారు కూడా ఉన్నారు....."

"మంగళ అంటే ఆమధ్య చేరిన రిసెర్చి అసిస్టెంట్ కదూ" అంది అరుణ నీరసంగా "అవునాంటీ ఇద్దరూ కలిసి సెలక్ట్ చేశారు ఆ చీర బహుశామీకు సర్‌ప్రైజ్ ఇవ్వాలనేమో!

"అవునవును..." అంది అరుణ పైకి ఏ భావమూ వ్యక్తం చెయ్యకూడదని శతవిధాలా ప్రయత్నిస్తోంది. లోపల అప్పుడే సెగలు పొగలు మొదలైంది. మనసు ఎండుటాకులా రెపరెప లాడుతూ, గాలి విసురుకి ఏ క్షణాన్నైనా రాలి పడేట్లుంది. లేత నీలపు ఆకాశంలో అంతదాక విహరించిన వెండిమబ్బు మాడిపోయి మసి పూసుకున్నట్ల యింది. అంతవరకూ అంతెత్తున తేలియాడిన ఆ తెల్లమబ్బుకి ఆ నల్లముసుగు భారమై. ఏక్షణాన్నైనా కరిగి నీరై కురవబోతున్నట్లుంది.

అరుణ చటుక్కున లేచింది వంటింట్లోకి వెళ్ళేందుకు - కాఫీ తెచ్చేనెపంతో.

"వద్దాంటీ, నాకిప్పుడేం వద్దు. నే త్వరగా వెళ్ళి చాప్టర్ పూర్తి చేసుకోవాలి. మళ్లీ తీరిగ్గా వస్తాలెండి" అంటూ మరోమాటకి తావివ్వకుండా భుజాన సంచీ తగిలించుకుని లేచింది కుసుమ.

"ఓకె". అంది అరుణ మనసులో బ్రతుకు జీవుడా అనుకుని.

ఇప్పుడిక ఎవరితోను మాట్లాడాలని లేదు. ఒంటరిగా కూర్చుని ఆలోచించుకోవాలనిపిస్తోంది. పనిమనిషిని కూడా పంపించేసి తలుపు గడియ వేసేసింది. వచ్చి బెడ్‌రూములో పక్కమీద వెల్లకిలా పడుకుంది.

కుసుమ చెప్పిన సంగతుల్ని, మధ్యాహ్నం భర్త చెప్పినమాటల్నీ పునశ్చరణ చేసుకుంటూంటే ఆశ్చర్యం, అనుమానం, ఆవేదన పోటీలు పడుతూ భ్రమరాల్లా మనసును చుట్టు ముట్టాయి.

నిజమా? నిజమే అయితే ఏం చెయ్యాలిప్పుడు? నన్ను వదిలేస్తానంటారా!...రెండిళ్లంటారా?.... అంతవరకూ వస్తుందా? ఎదిగిన పిల్లలున్నారు ఏ మనుకుంటారు! వియ్యాల వారికి తెలిస్తే!...ఛీ...నిజమై ఉండదు. యాభై ఏళ్లు దాటినా! ...రోబోట్ కా!....ఏమో? పిల్లల్ని పిలిపిస్తే!....ఛీ మధ్యవర్తుల్లాగ! ఏం చెయ్యడం?....ఇంటర్ మీడియట్ చదివిన దానికి ఉద్యోగం ఎవరిస్తారు! గ్రాడ్యుయేషన్ అయినా పూర్తి చెయ్యాల్సింది...ఓపెన్ యూనివర్సిటీలో చేరితే అప్పటిదాకా ఎక్కడుండటం! ....ఛీ ఏమిటీఆలోచనలు! అసలు నిజమో,కాదో మరి ఆయన ప్రవర్తనకి అర్థం? నిజమేనేమో ...పాతికేళ్లు వచ్చినా పటిష్టత లేదా వివాహ సౌధానికి! ఒక్క పిల్లగాలి విసురుకే బీటలు తీసి కూలిపోతుందా?....అలా కూలిపోకుండా నిలిచినందుకే వెండిపండుగ చేసు కుంటారా దంపతులు? ఆ పండుగ దాటితే ఇక కూలిపోదన్న నమ్మకం ఏర్పడుతుందా? ఇంక సరిగ్గా వారం రోజులుంది పాతకేళ్లు పండే పెళ్లిరోజు. ఈ వారంరోజులూ ఏమెరగనట్లుంటే! ...ఛీ, ఏ మొహం పెట్టుకుని సిల్వర్ జూబ్లీ చేసుకోడం! అయినా, ఆయనకి గుర్తుందో లేదో - అంతా తన పిచ్చి కాని! ప్రతి ఏడూ తనే గుర్తుచేస్తుంది. "ఇవాళ మన పెళ్లిరోజు." అంటూ. ఈసారి తను ఏ మొహంపెట్టుకుని చెబుతుంది "వెండి పండుగ అంటూ - . వివాహమే దండుగ అవుతూంటే?

మంచం మీద నుంచి లేచి, ఎదురుగా ఉన్న నిలువుటద్దంలో ముఖం చూసు కుంది. ముప్పయి లంఖణాలు చేసినట్లు పీక్కుపోయింది. కనుకొలకుల్లోంచి కన్నీటి చుక్కలు నెమ్మదిగా జారాయి. చెంపలు తుడుచుకుని బాత్‌రూమ్‌కి వెళ్లింది ముఖం కడుక్కుని మామూలుగా ఉండటానికి.